## సింగరేణిలో జనరల్ మజ్దూర్లకునైనీ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులో బదిలీ/డిప్యూటేషన్‌పై పనిచేసేందుకు అవకాశం

జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలోని ఒడిశా రాష్ట్రం అంగుల్‌లోని నైనీ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులో బదిలీ లేదా డిప్యూటేషన్‌పై పనిచేయడానికి ఆసక్తి ఉన్న పట్టభద్రులైన జనరల్ అసిస్టెంట్ల నుంచి దరఖాస్తులను ఆహ్వానించారు. ఈ మేరకు సింగరేణి సంస్థ ప్రధాన కార్యాలయం నుంచి ఈ నెల 16న ఉత్తర్వులు జారీ అయ్యాయి. సంస్థలోని వివిధ ఏరియాల్లో పనిచేస్తున్న పట్టభద్రులైన జనరల్ అసిస్టెంట్లు నైనీ ప్రాజెక్టులో పనిచేయడానికి ఆసక్తి ఉంటే తమ దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి ఈ నెల 30వ తేదీలోగా జనరల్ మేనేజర్ (పర్సనల్), పారిశ్రామిక సంబంధాలు, మానవ వనరుల విభాగానికి పంపించాలని సూచించారు. అభ్యర్థుల నుంచి నిర్దేశిత నమూనాలో దరఖాస్తులు స్వీకరించి, అన్ని ఏరియాల నుంచి వచ్చిన అర్హులైన ఉద్యోగుల పేర్లతో ప్యానెల్ జాబితాను రూపొందించనున్నట్లు తెలిపారు. అనంతరం ఎంపిక కమిటీని ఏర్పాటు చేసి నైనీ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులో బదిలీ లేదా డిప్యూటేషన్‌పై పనిచేసేందుకు ఉద్యోగులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. అయితే క్రమశిక్షణా చర్యలకు సంబంధించిన విచారణలు పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల దరఖాస్తులను పంపించరాదని స్పష్టం చేశారు. అన్ని గనులు, విభాగాల నోటీసు బోర్డుల్లో ఈ సమాచారాన్ని ప్రదర్శించి విస్తృత ప్రచారం కల్పించాలని అన్ని ఏరియా జనరల్ మేనేజర్లను ఆదేశించారు.

## తెలంగాణ పేరు చెప్పుకొని వందల ఎకరాలు సంపాదించుకున్న కల్వకుంట్ల కుటుంబం...

- స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )సెప్టెంబర్ 19:
తెలంగాణ పేరు చెప్పుకొని మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కుటుంబ సభ్యులు వందల ఎకరాలు సంపాదించుక ఉన్నారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబానికి 2014 ఎన్నికల ఆపిడవిట్లో ఒక్క ఎకరం లేదని చెప్పి, 2024 వచ్చేసరికి వందల ఎకరాలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబ సభ్యుల ఆస్తులన్నీ కూడా అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఆక్రమంగా సంపాదించినవేనని ఆరోపించారు. అధికారం చేపట్టక ముందు 2014లో వారికి ఉన్న ఆస్తులు ఎన్ని..? 2024లో ఉన్న ఆస్తులు ఎన్ని ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు నిజంగా నీతిమంతులే అయితే...కేసీఆర్ ప్రస్తుత ఆస్తుల వివరాలను తెలంగాణ ప్రజలకు చెప్పి నిజాయితీ నిరూపించ కోవాలని సవాల్ విసిరారు. ఆస్తులు ఎలా వచ్చాయో... వాటి వివరాలు వెల్లడించకుండా ఎదురు దాడికి దిగుతూ... అసలు విషయాన్ని పక్క దారి పట్టిస్తూ .. తప్పించుకోవాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## హుజురాబాద్ పట్టణాన్ని అని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తాం

- మున్సిపాలిటీ ఛైర్మన్ రొటాల సుహాసిని మనోజ్ రావు.
- రూ.15 లక్షలతో మురికి కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఛైర్మన్



కరీంనగర్/హుజురాబాద్/సెప్టెంబర్ 19/అక్షరం న్యూస్:
పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు రూ.15 లక్షల వ్యయంతో చేపట్టనున్న మురికి కాలువ నిర్మాణ పనులకు హుజురాబాద్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ శ్రీమతి రొంటాల సుహాసిని మనోజ్ రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని ఆమె తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు. పట్టణ అభివృద్ధికి అవసరమైన పనులను దశలవారీగా చేపట్టి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. సైదాపూర్ క్రాస్ రోడ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్మించనున్న మురికి కాలువతో మురుగు నీటి సమస్యకు పరిష్కారం లభించడంతో పాటు పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్యం మెరుగుపడుతుందని తెలిపారు. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో రాజీ లేకుండా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ అంజలి, కౌన్సిలర్లు కొండ ప్రశాంతి, మహమ్మద్ ఖలీద్ హుస్సేన్, బోరాగాల మొగిలి, బండ వెన్నెల నవీన్, సందమల్ల పుణ్య బాబు, కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి వంతెనపై గణేష్ నిమజ్జనం, శోభాయాత్ర మార్గాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్





జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని గోదావరిఖని, రామగుండం పారిశ్రామిక ప్రాంతాల్లో గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ పోలీసు అధికారులతో కలిసి పరిశీలించారు. గణేష్ నిమజ్జనం గోదావరి వంతెనపై నిర్వహించనున్న నేపథ్యంలో పోలీసు సిబ్బంది, బందోబస్తు ఏర్పాట్లు, మంచినీటి వసతి, గజఈతగాళ్ల ఏర్పాటు, విద్యుత్ దీపాల సౌకర్యం తదితర ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంతో పాటు మంచిర్యాల జిల్లాలోని శ్రీరాంపూర్, రామకృష్ణాపూర్, జైపూర్ ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో గణేష్ విగ్రహాలు నిమజ్జనానికి రానున్నందున ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. నిమజ్జనానికి వచ్చే వాహనాల రాకపోకల మార్గాలు, అవసరమైన చోట్ల చేపట్టాల్సిన ట్రాఫిక్ మళ్లింపు ప్రాంతాలను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. నిమజ్జన కార్యక్రమానికి సంబంధించిన అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఈసారి మరింత కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించాలని పోలీసు అధికారులకు పోలీస్ కమిషనర్ సూచించారు.

## ప్రైవేటు సెక్యూరిటీ గార్డులపై వివక్ష చూపుతున్న అధికారులు

- 70 మంది గార్డులను రోడ్డున పడేస్తున్న అధికారులు.
- సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ఐక్య సంఘం నాయకులు సంకే రవి, దూలం శ్రీనివాస్.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి, సెప్టెంబర్ 19/ అక్షరం న్యూస్ –:
మందమరి డివిజన్ పరిధి సింగరేణిలో ఎస్ అండ్ పిసి ప్రైవేటు సెక్యూరిటీ గార్డుగా గత 12 సం.రాలుగా పనిచేస్తున్న గార్డులను దాదాపుగా 50 మంది కార్మికులను డ్యూటీలకు తీసుకోకుండా గత 4 నెలలుగా ఆఫీసుల చుట్టు తిప్పుకుంటున్నారని సింగిరెడ్డి కాంట్రాక్ట్ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ఐక్య సంఘం గౌరవ అధ్యక్షుడు సంకె రవి, ప్రధాన కార్యదర్శి దూలం శ్రీనివాస్ లు ఆరోపించారు. మందమర్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత టెండర్లల్లో జరిగిన చిన్న చిన్న పొరపాటులను సాకుగా చూపిస్తూ దాదాపు 19 మంది కార్మికులను కూడా తొలగించారన్నారు. టెండర్ మొదలైనప్పటి నుంచి అసలే విధుల్లోకి తీసుకోని కార్మికులు 50 మంది, డ్యూటిలకు తీసుకున్న తర్వాత రిపోర్ల పేరుతో 19 మందిని మొత్తంగా దాదాపు 70 మంది గార్డులను తొలగించి రోడ్డున పడేశారన్నారు. అధికారులు చేసిన తప్పుల వల్ల ఈ టెండర్ ఆగిపోతే, కొత్త టెండర్ పిలిచి కార్మికులకు ఉపాధి కల్పించాలని దాదాపు నెల రోజుల పాటు జరిగిన పోరాటం సందర్భంగా కార్మిక శాఖ మంత్రి, చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి స్పందించి బహిరంగంగా జియంతో కొత్త టెండర్ పిలిచి, ఈ 213 మంది కార్మికులను ఏలాంటి ఇబ్బందులు పెట్టకుండా అందరిని విధుల్లోకి తీసుకోవాలని చెప్పడం జరిగిందన్నారు. జి.ఎం కూడా బహిరంగంగానే అందరిని తీసుకుంటామని హామీ ఇచ్చారు. కానీ టెండర్ వచ్చిన తర్వాత బహిరంగంగా ఇచ్చిన హామిని మరచి, కార్మికుల మీద కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతూ, 70 మంది గార్డులను నేటి వరకు పనిలోకి తిసుకోలేదన్నారు. దీనిపై సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ఐక్య సంఘం తరుపున గత 2 నెలలుగా జియం ఆఫీసు చుట్టూ, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ చుట్టూ తిరుగుతున్న పొంతన లేని మాటలతో కాలయాపన చేస్తున్నారన్నారు. 12 సం.రాలుగా ఇదే ఉపాధిని నమ్ముకుని కుటుంబాలను పోషించుకుంటున్న కార్మికులను ఇలా నిర్లక్షనంగా తొలగించడం ఎంతవరకు సమంజసమో అధికారులు అలోచించుకోవాలన్నారు. కార్మిక శాఖ మంత్రి నియోజకవర్గ ఎమ్మెల్యే స్థానిక యువత ఉపాధిపై అధికారులతో మాట్లాడి 70 మంది కార్మికుల కుటుంబాలను రోడ్డుపాలు కాకుండా తిరిగి విధుల్లోకి తీసుకునేలా చొరవ తీసుకొవాలన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి అకారణంగా తొలగించిన 70 మంది గార్డులను విధుల్లోకి తీసుకోవాలని లేని యెడల కార్మికులు వారి కుటుంబాలతో పాటు స్థానిక ప్రజలందరిని తీసుకోని ఛలో జియం ఆఫీసుకు సైతం కదులుతామని హెచ్చరించారు.

## విద్యార్థులు మంచిని ఎంచుకొని సన్మార్గంలో నడవాలి






- మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ పర్స రమేష్.

మంచిర్యాల జిల్లా/ మందమర్రి, సెప్టెంబర్ 19/అక్షరం న్యూస్ –:
విద్యార్థులు మంచి నేర్చుకొని సన్మార్గంలో నడవాలని మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ పర్స రమేష్ అన్నారు. మందమర్రి పట్టణంలోని తెలంగాణ మెడల్ హైస్కూల్, ఇంటర్మీడియట్ విద్యాలయంలో ప్రమాణ స్వీకార వేడుకల కార్యక్రమాన్ని శనివారం పాఠశాల ప్రిన్సిపల్ సారా తస్నీం ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 2026- 27 సంవత్సరానికి భారత ఎన్నికల నిబంధనల ప్రకారం 8,9,10, ఇంటర్మీడియట్ తరగతుల విద్యార్థులకు లీడర్ కోసం నిర్వహించిన ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులకు నాయకులుగా ఎంపికైన వారి పదవిని సూచిస్తున్న భుజమాలను అలంకరించి బ్యాడ్జీలను అందించి అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలను ఉపాధ్యాయుల వరకు చేరవేసేలా వారికి నాయకుణ్ణి ఎన్నుకునేలా ఎన్నికల నిబంధాల ప్రకారం నిర్వహించడం గొప్ప విషయమన్నారు. విద్యార్థులందరూ సెల్ ఫోన్ లకు బానిసలు కాకూడదని హెచ్చరించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు అందరినీ అలరించాయి. స్కూల్ కెప్టెన్. జయశంకర్ (సిఇసి సెకండ్ ఇయర్), హెడ్ బాయి. ఆడెపు చరణ్ (ఎంపీసీ ఫస్టియర్), హెడ్ గర్ల్. సాహితీ (సిఇసి ఫస్టియర్)స్పోర్ట్స్ క్యాప్టెన్ (చరణ్ 9వ తరగతి క్లాస్) ప్రకృతి కెప్టెన్ యుక్త హాసిని (ఏసీఈ ఫస్టియర్) లకు సీఐ రమేష్ బ్యాడ్జిలు అందించి అధికారికంగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేశారు.

## ఆపదలో ఉన్న వారికి రక్తదాత సాయి

- 11వసారి రక్తదానం

జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేస్తూ సామాజిక సేవలో తనవంతు కృషి చేస్తున్న ఎన్టీపీసీ ప్రాంతానికి చెందిన సామాజిక సేవ కార్యకర్త పైడి సాయి 11వసారి రక్తదానం చేశారు. శనివారం సింగరేణి ఆసుపత్రిలో కాలు విరిగి చికిత్స పొందుతున్న సింగరేణి మాజీ ఉద్యోగి భార్య మిరిమిడి పుల్లక్కకు అత్యవసరంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన యువత ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని కోరారు. తాను ఇప్పటివరకు 11 సార్లు స్వచ్ఛందంగా రక్తదానం చేసినట్లు తెలిపారు. హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో తన మిత్రుడు రవి గౌడ్‌తో కలిసి యువతను రక్తదానానికి ప్రోత్సహిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గత కొంతకాలంగా రక్తదానంతో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ నాయకులు రవి గౌడ్, పైడి సాయి నీ వైద్యులు, అధికారులు, పలువురు అభినందించారు.



## కుమార్ గణేష్ మండపాన్ని సందర్శించిన డియస్పి విట్టల్ రెడ్డి



మద్నూర్ / సెప్టెంబర్ 19 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

మద్నూర్ మండల కేంద్రంలోని కుమార్ గణేష్ మండపాన్ని శనివారం బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి, బిచ్కుంద సీఐ రవికుమార్, మద్నూర్ ఎస్ఐ మోహన్ రెడ్డి, బిచ్కుంద ఎస్ఐ రాజు, తహసీల్దార్ ముజీబ్, ఫైర్ ఆఫీసర్ మదన్, లీడింగ్ ఫైర్‌మెన్ నర్సింలు తదితర అధికారులు సందర్శించాడం జరిగిందని గణేష్ మండలి నిర్వాహకుడు రఘు తెలిపారు .ఈ సందర్భంగా అధికారులు కుమార్ గణేశుడిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణనాథునికి హారతి ఇచ్చి ఆశీస్సులు పొందారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. గణేష్ మండపాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు శాఖ తరఫున అవసరమైన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.అధికారులు కుమార్ గణేష్ మండపాన్ని సందర్శించి పూజల్లో పాల్గొనడంతో నిర్వాహకులు, భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తి, శాంతి, సోదరభావంతో కొనసాగాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

## విద్యార్థుల సౌకర్యం కోసం నా వంతు కృషి



ఆంజనేయులు సాగర్

అంజయ్య నగర్ డివిజన్ ప్రతినిధి: సిద్ధిక్ నగర్ కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో గత కొన్ని రోజులుగా నెలకొన్న నీటి సమస్యకు పరిష్కారం లభించింది. నీటి కొరత కారణంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాలమణి అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఆంజనేయులు సాగర్ సంబంధిత డీజీఎం అధికారులతో మాట్లాడి, పాఠశాలకు మంజీరా నీటి కనెక్షన్ ఏర్పాటు చేయించారు. ఇందుకు అవసరమైన ఖర్చును తన సొంత నిధులతో పనులను పూర్తి చేయించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు సాగర్ మాట్లాడుతూ.. "ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు, వారికి విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదు. ఉపాధ్యాయులు ఇబ్బంది పడితే దాని ప్రభావం నేరుగా విద్యార్థులపై పడుతుంది. అందుకే విద్యార్థుల సౌకర్యం కోసం నా వంతుగా ఎల్లప్పుడూ ముందుంటాను" అని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎదురయ్యే చిన్నచిన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరూ తమకు తోచినంతగా ముందుకు వచ్చి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ విద్యార్థుల కోసం చేసే చిన్న సహాయం కూడా వారి భవిష్యత్తులో గొప్ప ప్రభావాన్ని చూపుతుందని అన్నారు. మనం చిన్నారులకు అందించే సహాయం, రేపు వారిలో ఒక మంచి నాయకుడిని, ఒక ఆదర్శవంతమైన పౌరుడిని తీర్చిదిద్దే స్ఫూర్తిగా మారాలి. పిల్లలు మనల్ని చూసి నేర్చుకోవాలి. సేవాభావం, బాధ్యత, ఇతరులకు సహాయం చేయాలనే ఆలోచన వారిలో పెంపొందాలి అని ఆంజనేయులు సాగర్ పేర్కొన్నారు. నీటి సమస్య పరిష్కారమైన సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఆంజనేయులు సాగర్ కి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాలమణి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిద్ధిక్ నగర్ జనరల్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, నాయకులు రాము, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జన శోభాయాత్ర మార్గాన్ని పరిశీలించిన డీఎస్పీ విఠల్ రెడ్డి



మద్నూర్ / సెప్టెంబర్ 19 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

మద్నూర్ మండలంలో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకుని నిమజ్జన శోభాయాత్ర వెళ్లే మార్గాన్ని బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.శోభాయాత్ర మార్గంలో ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్ తీగలు, అగ్నిప్రమాద నివారణ, భక్తుల భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. పోలీస్, ఫైర్, విద్యుత్ శాఖల సిబ్బంది సమన్వయంతో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని తెలిపారు. నిమజ్జన సమయంలో పటిష్టమైన బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని పోలీసు సిబ్బందికి సూచించారు.భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు శాఖకు సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని డీఎస్పీ కోరారు.ఈ పరిశీలనలో బాన్సువాడ డియస్పి విట్టల్ రెడ్డి, బిచ్కుంద సీఐ రవికుమార్, మద్నూర్ ఎస్ఐ మోహన్ రెడ్డి, బిచ్కుంద ఎస్ఐ రాజు, తహసీల్దార్ ముజీబ్, పంచాయతీ కార్యదర్శి సందీప్, ఫైర్ కార్యాలయ ఎస్ఐ మధన్, జంధార్ నర్సింలు, ఉప సర్పంచ్ రమేష్, మాజీ ఎంపీటీసీ గడ్డంవార్ లక్ష్మణ్ పాల్గొన్నారు.



# అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందించడమే సర్కారు లక్ష్యం





- **స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)సెప్టెంబరు 19: స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని విధంగా రూ.1600 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, అర్హులైన వారందరికి సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రఘునాథపల్లి మండల కేంద్రంలో రూ.33 లక్షలతో నిర్మించే ఆహార దినుసుల గోదాం. రూ.10 లక్షలతో నిర్మించే ఎస్సీ కమ్యూనిటీ హాల్, రూ.10 లక్షలతో నిర్మించే కుర్మ కమ్యూనిటీ హాలు ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం శంకుస్థాపన చేయడంతో పాటు రూ.10 లక్షలతో నిర్మించిన వివో భవనం, రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ

ఇళ్లను ప్రారంభించారు. అంతకు ముందు మండల కేంద్రంలోని రైతు వేదికలో 24 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను, 35 మందికి సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఏఎస్ఆర్ గార్డెన్ లో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నియోజనవర్గంలోని అర్హులైన ప్రతీ ఒక్క పేద కుటుంబానికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడమే ఏకైక సంకల్పంగా పని చేస్తున్నానని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల కోసం ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని. ఎవరైనా అడిగితే నా దృష్టికి తీసు కు రావాలనిసూచించారు.ఎల్నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ నియోజకవర్గంలో వానాకాలం పంటలకు సరిపడే నీళ్లు రిజర్వాయర్లలో ఉన్నాయని. రైతులు ఎవరూ అందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. అభివృద్ధి పనులు జరుగుతుంటే కొంత మందికి కళ్లకు కనిపించడం లేదని. 15 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి ఎం చేశాడో ప్రజలు ఒక్కసారి అలోచించాలని, చిల్లర పనులు, చిలిపి చేష్టలు, అవినీతి, ఆక్రమాలతో నియోజకవర్గ పరువు తీశాడని అరోపించారు. నేను ఎమ్మెల్యేగా ఎన్నికయిన మూడేళ్లలో రఘునాథపల్లి గ్రామానికి రూ.3.50 కోట్ల అభివృద్ధి పనులు

మం జూరయ్యాయని, మరో 50 ఇందిరమ్మ ఇళ్లతో పాటు సీసీ రోడ్లకు రూ.90 లక్షలు, కుర్మ కమ్యూనిటీ హాల్ భవనానికి మరో రూ.10 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె మహేందర్ రెడ్డి, కోళ్ల రవి, మేకల నరేందర్, ఎండి.బాషుమియా, కొలిపాక మల్లేష్, సిద్దేశ్, రంగోజు ఈశ్వరయ్య. ఎంపిడివో కావ్య, తహసీల్దార్ రాజేష్ రెడ్డి, ఎంపివో మధుసూదన్, సర్పంచ్ లు గొంగళ్ల అబ్రహీం, పోకల శ్రీనివాస్, వీరస్వామి, రాజశేఖర్, ఇరియా నాయక్, సింగిరెడ్డి సునీత, వల్లాల అశోక్, అక్కెనపల్లి సుజాత, జోజి ఉపేంద్ర, పొన్నగంటి చైతన్య తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణి చేసిన రామ్ పటేల్






మద్నూర్ / సెప్టెంబర్ 19 ( అక్షరం న్యూస్ – కామారెడ్డి )

మద్నూర్ మండలం పెద్ద శక్కర్గ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు మీర్జాపూర్ ఆలయ చైర్మన్ రామ్ పటేల్ పంపిణి చేశారు. శనివారం రోజున విద్యార్థులకు నూతన దుస్తులు అందించడం తో విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. పాఠశాలలో నిర్వహించినటువంటి ప్యారెంట్స్ మీటింగ్ లో పాల్గొన్నారు. చైర్మన్ రామ్ పటేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యాను అందించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను ఇష్టం, శ్రద్ధ, క్రమ శిక్షణ తో విద్య నేర్చుకోవాలని కోరారు.

ఇప్పటి వరకు ప్రభుత్వ ఉద్యోగాలు 90 % ప్రకభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు, డాక్టర్లు, ఇంజినీయర్లు, ప్రొఫెసర్లు, కలెక్టర్లు లాంటి ఉద్యోగాలు సాధించడం జరిగిందని తెలిపారు. ప్రవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యాను అందించడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపై ప్రత్యక శ్రద్ధ తీస్కొని వారు ఇంటికీ వచ్చాక వారికి మంచి వాతావరణం కల్పించి చదువుపై ద్యాస, ఆసక్తి కలుగే విధంగా ప్రోత్సాహం అందించాలని కోరారు. ఆంగ్ల మద్యమం కంటే తెలుగు మద్యమంలో చదువు నేర్చుకునే వారికి అధిక శాతం ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రవేటు రంగాలలో ఉన్నత స్థితులలో స్థిరపడటం జరిగిందని తెలిపారు. పాఠశాల అభివృద్ధి కొరకు కలిసి కట్టుగా పూర్తి స్థాయిగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరస్వార్ సాయిలు మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణ తో చదవాలని కోరారు. జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు సహకారం తో పాఠశాల మరియు గ్రామం ఆదర్శంగా ఏర్పడే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఏకరూప దుస్తుల పంపిణి కార్యక్రమం లో మీర్జాపూర్ ఆలయ చైర్మన్ రామ్ పటేల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దరస్వర్ సాయిలు, హెడ్ మాస్టర్ శివప్రభ, తుంవార్ విజయ్, ఉపాధ్యాయ బృందం సభ్యులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అశోక్ పటేల్ కుటుంబం భక్తిశ్రద్ధలతో గణపతి పూజలు



మద్నూర్ / సెప్టెంబర్ 19 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పి. అశోక్ పటేల్ (కండక్టర్) కుటుంబ సభ్యులు తమ ఇంట్లో గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గణపతిని అంగరంగ వైభవంగా, ఆకర్షణీయంగా అలంకరించి పూజలు నిర్వహిస్తున్నారు.అశోక్ పటేల్‌తో పాటు ఆయన భార్య సునీత పాటిల్, ముగ్గురు కుమార్తెలు ప్రీతిక పాటిల్, ప్రియా దర్శిక పాటిల్, ప్రణతి పాటిల్ కుటుంబ సభ్యులందరూ కలిసి ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం గణపతి పూజలు, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. ఇంట్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, గణపతి దేవుని ఆశీస్సులతో ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి రైతన్నలకు మేలు జరగాలని, పంటలు బాగా పండి రైతు కుటుంబాల్లో సంతోషం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. అలాగే గ్రామంలో గణపతి నిమజ్జన కార్యక్రమం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా, ఉత్సాహంగా, ఉల్లాసంగా, సోదరభావంతో నిర్వహించుకునేలా గణపతి దేవుని ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు.తమ ఇంట్లో ప్రతిష్ఠించిన గణపతికి 11 రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం పూజలు నిర్వహించనున్నట్లు అశోక్ పటేల్ కుటుంబ సభ్యులు



తెలిపారు. భక్తి, శ్రద్ధలతో కుటుంబ సభ్యులంతా పూజా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.



## రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎండీ ముస్తాఫా



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా 54వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ ముస్తాఫా నియమితులయ్యారు. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ శుక్రవారం ప్రకటన విడుదల చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లిసంఘటన్ సృజన్ అభియాన్‌లిలో భాగంగా తెలంగాణలో మూడు జిల్లాల/కార్పొరేషన్లకు అధ్యక్షులను నియమిస్తూ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఆమోదం తెలిపారని ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపారు.ఇందులో భాగంగా -1. రామగుండం కార్పొరేషన్ - ఎండీ ముస్తాఫా 2. రంగారెడ్డి - శ్రీమతి చిగిరింత పారిజాత 3. సంగారెడ్డి - పటోళ్ల చంద్రశేఖర్ రెడ్డి లను నియమించారు.54వ డివిజన్ కార్పొరేటర్‌గా సేవలందిస్తున్న ఎండీ ముస్తాఫాకు కార్పొరేషన్ పగ్గాలు అప్పగించడంపై స్థానిక కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. పార్టీ కోసం క్షేత్రస్థాయిలో కృషి చేసిన నాయకుడికి గుర్తింపు లభించిందని పలువురు నాయకులు అభిప్రాయపడుతున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ఈ నియామకం కీలకంగా మారనుంది.నూతనంగా నియమితులైన ఎండీ ముస్తాఫాకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఎంత ఉత్కంఠ గా ఎదురుచూసిన కాంగ్రెస్ పార్టీలో ఈ నియామకం ఆశ్చర్యాన్ని కలగజేసింది.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి జలాభిషేకం




కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 19 /అక్షరం న్యూస్:

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం జలాభిషేకం నిర్వహించారు. భారత రాజ్యాం గ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి, కల్పిత నాయకుడు అనే పుస్తకం రాసి న అమర ప్రసాద్ ను కోర్టు ఆదేశాలతో పోలీసులు అరె స్టు చేసి14రోజుల రిమాండ్ విధించడంపై ఈ కార్యక్ర మాన్ని చేపట్టారు.అంబేద్కర్ సంఘము చేసిన పోరాటా లు, పెట్టిన కేసుల వల్ల ఈ విజయం సాధించిన సంద ర్భంగా అంబేద్కర్ విగ్రహనికి జలాభిషేకం చేసి పూల మాల వేసి నివాళులు అర్పించినట్లు తెలిపారు.ఈకార్య క్రమంలో అంబేద్కర్ యువజన సంఘము జిల్లా వర్కిం గ్ ప్రెసిడెంట్ బిట్లసురేందర్,ఎల్లారెడ్డి డివిజన్అధ్యక్షుడు మర్లు సాయిబాబు,డివిజన్ ఉపాధ్యక్షుడు మర్లు సాయి లు, డివిజన్ ప్రధాన కార్యదర్శి రోడ్డ సాయిబాబు, ఎల్లా రెడ్డి మండల అధ్యక్షుడు అమృతి, మండల ఉపాధ్యక్షు డు గౌతమ్, మండల ప్రధాన కార్య దర్శి కుసులకంటి సా యిలు, పట్టణ అధ్యక్షుడు ఎర్రోళ్ల ఎల్లుబాబు,ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యా య సంగం సభ్యులు కనీరామ్, జ్ఞానేశ్వర్ , వెం కటయ్య తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఆబాదిలో భక్తి సందడి

- ఆరవ రోజు గణనాథుడికి ప్రత్యేక పూజలు.
- కోలాటాలు, దాండియాతో మహిళల సందడి.



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 19/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి పట్టణంలోని 2వ వార్డు న్యూ ఆబాది గణేష్ మండపం వద్ద ఆరవ రోజు శనివారం వేడుకలు భక్తిశ్రద్ధ లతో వైభవంగా జరిగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు పా ల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అ నంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి, పిల్లాపా పలు, పాడిపంటలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషా లతో ఉండాలని భక్తులు కోరుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు నిర్వహించిన కోలాటాలు,దాండియా ఆటలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఆటపాటలతో మండపం పరిసరాలు సందడిగా మారాయి.

## ఘనంగా కుంకుమ పూజ



చిగురుమామిడి/సెప్టెంబర్ 19, అక్షరం న్యూస్, చిగురుమామిడి మండలం లోని గునుకుల పల్లె గ్రామ పరిధిలోని అరకాలపల్లె లో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం సామూహిక కుంకుమార్చన పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అనంతరం మహా అన్నదానం కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతి ఏటా ఇలాగే భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు, ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామని, గ్రామంలో సుఖ సంతోషాలతో, అందరూ ఐక్యమత్యంతో ఉండాలని గణనాథుని వేడుకున్నామని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల మహిళల్లో భక్తి భావంతో పాటు ఐక్యత పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో విగ్రహ దాత చిట్యాల స్వాతి తిరుమలరెడ్డి, గ్రామ మహిళలు, యువకులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జీవీ ప్రకాశ్, కయాడుల హారర్ థ్రిల్లర్ మెప్పించిందా?




మ్యూజిక్ డైరెక్టర్‌గా ఎప్పుడూ బిజీగా ఉండే జీవీ ప్రకాశ్ కుమార్, హీరోగానూ వరుస సినిమాలు చేస్తూ తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తాజాగా ఆయన నటించిన సరికొత్త హారర్ థ్రిల్లర్ 'ఇమ్మోర్టల్' నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి ఈ సినిమా ఏ మేరకు భయపెట్టింది? కథేంటి? రివ్యూలో తెలుసుకుందాం!

**కథ**

హైదరాబాద్‌లో తన మామయ్యకు చెందిన ప్రింటింగ్ ప్రెస్‌లో డిజైనర్‌గా జాబ్ చేస్తుంటాడు మహి (జీవీ ప్రకాశ్ కుమార్). అద్దె ఇంటి కోసం ప్రతిరోజూ నానా అవస్థలు పడుతుంటాడు. తక్కువ బడ్జెట్‌లో మంచి ఇల్లు దొరకక సతమతమవుతున్న తరుణంలో.. సింధు (కయాదు లోహర్) అనే యువతి షేరింగ్ ఫ్లాట్ గురించి ఫోన్ చేస్తుంది. ఆమె చెప్పిన అడ్రస్‌కి వెళ్లిన మహి, తొలి చూపులోనే సింధు అందానికి మనసు పారేసుకుంటాడు. మహి కోరిందల్లా క్షణాల్లో సమకూరుస్తూ సింధు కూడా అతనికి చాలా దగ్గరవుతుంది. అయితే అదే ఫ్లాట్‌లో ఉంటున్న సింధు తాతయ్య ఆకాశ్ (టీఎమ్ కార్తిక్) ద్వారా ఆమె గురించి ఒక దిగ్భ్రాంతికరమైన నిజం బయటపడుతుంది. ఆ షాకింగ్ విషయం తెలిశాక మహి ప్రాణభయంతో వణికిపోతాడు. అసలు సింధు ఎవరు? ఆమె వెనుక ఉన్న రహస్యం ఏంటి? వెయ్యేళ్ల కిందటి మృగానికి సింధుకూ ఉన్న సంబంధం ఏంటి? చివరికి మహి ఆ ప్రమాదం నుంచి ఎలా బయటపడ్డాడు? అన్నదే మిగతా కథ.

**విశ్లేషణ:**

హారర్ జోనర్‌కు ఫాంటసీ, థ్రిల్లర్ అంశాలను జోడించి కొత్త ప్రయత్నం చేయాలని దర్శకుడు మారియప్పన్ చిన్న చేసిన ప్రయత్నం అభినందనీయం. అయితే కథా నేపథ్యం కాస్త పాతదే అయినప్పటికీ, దాన్ని మలిచిన తీరులో కొన్ని థ్రిల్లింగ్ మూమెంట్స్ ఉన్నాయి. సినిమా ప్రారంభం హీరో అద్దె ఇళ్ల కోసం పడే తిప్పలతో సామాన్యంగా మొదలవుతుంది. సింధు ఎంట్రీతో కథ వేగవంతం అవుతుంది. ఇంటర్వెల్ బ్యాంగ్‌లో దర్శకుడు ఇచ్చిన ట్విస్ట్ సినిమాపై ఆసక్తిని పెంచుతుంది. ఇక ద్వితీయార్థంలో వచ్చే సన్నివేశాలు, ప్రీ-క్లైమాక్స్ మరియు చివరి 20 నిమిషాల యాక్షన్ సీక్వెన్స్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. దర్శకుడు లాజిక్‌లకు కాస్త ఎక్కువగానే సినిమాటిక్ లిబర్టీ తీసుకున్నప్పటికీ, ఎంటర్‌టైన్‌మెంట్ పరంగా సినిమా పర్వాలేదనిపిస్తుంది. సీక్వెల్ ఉంటుందని హింట్ ఇస్తూ ముగించిన విధానం ఆకట్టుకుంటుంది.

**నటీనటులు:**

మహి పాత్రలో జీవీ ప్రకాశ్ కుమార్ చాలా సహజంగా నటించారు. ముఖ్యంగా భయం, ఆశ్చర్యం, ప్రేమ వంటి విభిన్న భావోద్వేగాలను తన హావభావాలతో బాగా పండించారు. ఇక ఈ సినిమాకు అసలైన ప్రాణం కయాదు లోహర్. సింధు పాత్రలో ఆమె ఒదిగిపోయిన తీరు, కళ్ల ద్వారా పలికించిన ఎక్స్‌ప్రెషన్స్ సినిమాను నిలబెట్టాయి. మిగతా నటీనటులు తమ పరిధి మేరకు బాగానే నటించారు.

**సాంకేతికంగా**

ఈ సినిమాకు శ్యామ్ సీఎస్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ చాలా పెద్ద ప్లస్ పాయింట్. అనేక సాధారణ సన్నివేశాలను కూడా తన నేపథ్య సంగీతంతో థ్రిల్లింగ్‌గా మార్చారు. సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్ వర్క్ కథకు తగినట్లుగా ఉన్నాయి. పరిమిత బడ్జెట్‌లో మేకర్స్ అనుకున్న అవుట్‌పుట్‌ను బాగానే తీసుకువచ్చారు.

## రెండోసారి తల్లిదండ్రులైన దీప్‌వీర్..


**పండంటి బిడ్డకు జన్మనిచ్చిన దీపిక..!**



బాలీవుడ్ స్టార్ జంట రణ్‌వీర్ సింగ్ , దీపికా పదుకొనే రెండోసారి తల్లిదండ్రులయ్యారు. సిద్ధి వినాయకుడి గణేశుడి ఆశీర్వాదం తీసుకున్న మరునాడే దీపిక పండంటి పాపాయికి జన్మనిచ్చింది. ఈ తీపి కబురును ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ద్వారా పంచుకుంది దీప్‌వీర్ జోడీ. ఇప్పటికే వీరికి దువా పదుకొనే సింగ్ అనే కూతురు ఉంది. ఇప్పుడు మరో బుజ్జాయి రాకతో వీరి కుటుంబంలో సంతోషం రెండింతలైంది. బాలీవుడ్ నటి దీపికా పదుకొనె(40) రెండో బిడ్డకు జన్మనిచ్చింది. ఇటీవలే మెటర్నిటీ ఫొటోషూట్ ఫొటోలు పంచుకున్న దీపికకు శనివారం పండంటి ఆడపిల్ల పుట్టింది. ఈ విషయాన్ని దీపిక, రణ్‌వీర్ జంట ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అభిమానులకు వెల్లడించింది. తమ చిన్నారి కాలి ముద్ర ఫొటోకు.. 'చిన్ని బుజ్జాయికి స్వాగతం' అనే క్యాప్ష న్ జోడించిందీ స్టార్ జోడీ. రెండోసారి తల్లిదండ్రులైన దీపిక, రణ్‌వీర్ లకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. తమ గారాలపట్టి దుపా పదుకొనె సింగ్ రెండో పుట్టిన రోజును పునస్కరించుకొని సెప్టెంబర్ 8వ తేదీన దీపిక తన మెటర్నిటీ ఫొటోషూట్‌కు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన విషయం తెలిసిందే.

## సీఎం విజయ్ కాల్ చేయగానే ఆశ్చర్యపోయా..

**ఆయన నిరాడంబరుడు : విజయ్ సేతుపతి**



తమిళనాడు ముఖ్యమంత్రి , ప్రముఖ నటుడు విజయ్‌తో తనకున్న అనుబంధం గురించి నటుడు విజయ్ సేతుపతిఆసక్తికర విషయాలను వెల్లడించారు. విజయ్ నిరాడంబరత తనను ఎంతగానో ఆశ్చర్యానికి గురిచేసిందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ జన్మదినం సందర్భంగా తాను శుభాకాంక్షలు తెలియజేశానని, ఆ తర్వాత ఊహించని విధంగా విజయ్ నుంచి తనకు ఫోన్ కాల్ వచ్చిందని సేతుపతి ఈ సందర్భంగా గుర్తుచేసుకు న్నారు.'ప్రియ మిత్రమా' అంటూ విజయ్ తనతో మాట్లాడారని, తన కుమారుడికి విషెస్ చెప్పినందుకు ఆయన ఎంతో సంతోషం వ్యక్తం చేశారని విజయ్ సేతుపతి తెలిపారు. అగ్ర నటుడైనప్పటికీ స్వయంగా ఫోన్ చేసి మాట్లాడటం తనను ఆశ్చర్యానికి గురి చేసిందని అన్నారు. ఈ స్థాయికి చేరుకున్నా విజయ్ ఎంతో నిరాడంబరంగా ఉంటారని ప్రశంసల జల్లు కురిపించారు. గతంలో 'జన నాయగన్' చిత్ర సెట్స్‌లో విజయ్‌ను చూశానని, అప్పుడు ఆయన ఎంతో ఆకర్షణీయం గా కనిపించారని తన పాత జ్ఞాపకాలను పంచుకున్నారు.

## సున్నం చెరువు భూ వివాదం..

టాలీవుడ్ నిర్మాత సి.కళ్యాణ్‌పై మాదాపూర్ పీఎస్‌లో ఫిర్యాదు.!



టాలీవుడ్ ప్రముఖ సినీ నిర్మాత సి. కళ్యాణ్ మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. హైదరాబాద్‌లోని హైప్రొఫైల్ ప్రాంతమైన మాదాపూర్ లో ఆయనపై ల్యాండ్ గ్రాబింగ్ ఆరోపణలు వస్తూ పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు నమోదైంది. సున్నం చెరువు ప్రాంతంలో తమకున్న భూములను, ప్లాట్లను బలవంతంగా కబ్జా చేయడానికి ఆయన యత్నిస్తున్నారంటూ బాధితులు, ప్లాట్ యజమానులు పోలీసులను ఆశ్రయించారు.వివరాల్లోకి వెళితే.. గుట్టల బేగంపేట్ పరిధిలోని సర్వే నంబర్లు 12, 12ఆ, మరియు 13లలో సియాట్ సొసైటీకి చెందిన ప్లాట్లు ఉన్నాయి. ఈ స్థలాలపై కన్నేసిన నిర్మాత సి. కళ్యాణ్, తన అనుచరులతో కలిసి శనివారం ఉదయం పూట హఠాత్తుగా ఆ ప్లాట్లలోకి అక్రమంగా ప్రవేశించినట్లు బాధితులు ఆరోపించారు. ఎవరికీ ఎలాంటి హక్కులు లేనప్పటికీ, తమ సొంత స్థలాల్లోకి చొరబడి ప్లాట్ల చుట్టూ బ్లూ షీట్లు కట్టేశారని, దీంతో తాము తమ సొంత భూముల్లోకి వెళ్లకుండా తీవ్రమైన అడ్డంకులు సృష్టించారని వాపోయారు. అసలు ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా ఇలా ప్రహరీలు కట్టడం, షీట్లు వేయడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని వారు మండిపడ్డారు.ఈ భూమికి సం బంధించి గతంలోనూ పలుమార్లు అక్రమ ఆక్రమణ ప్రయత్నాలు జరిగాయని సియాట్ సొసైటీ అధ్యక్షుడు శ్యామ్ సింగ్ తెలిపారు.

ప్రస్తుతం ఈ వివాదం ముప్పేట దాడిలా మారడంతో, బాధితులందరూ కలిసి శ్యామ్ సింగ్ నేతృత్వంలో మాదాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలివెళ్లారు. నిర్మాత సి. కళ్యాణ్‌తో పాటు ప్రకాష్ ధారక్, ప్రేమలత తదితరులు ఈ అక్రమ చొరబాటు వెనుక ఉన్నారని ఫిర్యాదులో స్పష్టంగా పేర్కొన్నారు. తమకు న్యాయం చేసి, అక్రమాలకు పాల్పడిన వారిపై వెంటనే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని వారు పోలీసులను కోరారు.బాధితుల నుంచి అందిన బలమైన ఫిర్యాదును స్వీకరించిన మాదాపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (జ×), ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణను ప్రారంభించారు. సర్వే నంబర్ల డాక్యుమెంట్లు, అసలు హక్కుదారుల వివరాలను పరిశీలిస్తున్నారు. టాలీ వుడ్ ప్రముఖ నిర్మాతపై ల్యాండ్ సెటిల్‌మెంట్, కబ్జా ఆరోపణలు రావడంతో ఈ ఉదంతం స్థానికంగానూ, సినీ పరిశ్రమ వర్గాల్లోనూ తీవ్ర సంచలనం సృష్టిస్తోంది.

## మహిళా సర్పంచ్‌కు వేధింపులు..!

- వాట్సాప్‌లో అసభ్యకర సందేశాలు
- కేసు నమోదు చేసిన పోలీసులు




చిగురు మామిడి/సెప్టెంబర్ 19, అక్షరం న్యూస్, చిగురుమామిడి మండలంలోని బొమ్మన పల్లి మహిళా సర్పంచ్‌ను వాట్సాప్ ద్వారా అసభ్యకర సందేశాలు, ఆడియోలు పంపుతూ వేధింపులకు పాల్పడినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన కత్తుల రమేష్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. తన వ్యక్తిగత జీవితాన్ని ప్రస్తావిస్తూ అవమానకరంగా మాట్లాడటంతోపాటు బెదిరింపులకు పాల్పడుతున్నాడని సర్పంచ్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు వాట్సాప్ సందేశాలు, ఆడియో క్లిప్పింగులను పరిశీలిస్తూ దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించిన ఆరోపణలు దర్యాప్తులో తేలాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

# అట్టహాసంగా ఆసియా క్రీడలు ఆరంభం..

**త్రివర్ణం చేబూని భారత బృందం కవాతు..!**

క్రీడాలోకం అమితాసక్తి కనబరుస్తున్న ఆసియా క్రీడలు ప్రారంభమయ్యాయి. అరకొర వసతులపై అసంతృప్తుల నడుమ జపాన్‌లోని నగోయ(ఝీుస్త్రశీఝ)లో శనివారం అట్టహాసంగా ఆరంభ వేడుకలు జరిగాయి. ఈ సెరొమొనీలో ఒలింపిక్ విజేత మనూ భాకర్ (ఝీుఅబ దీష్ఘునెవతీ), కబడ్డీ ఆటగాడు పవన్ షెహ్రావత్ లు భారత బృందానికి నేతృత్వం వహించారు. వీరిద్దరూ పతాకధారులుగా ముందు నడువగా.. అథ్లెటిక్స్ బృందం మువ్వన్నెల జెండాను చేబూని కవాతు చేసింది. ఆద్యంతం కన్నులపండువను తలపించిన ఈ దృశ్యం అనంతరం పతక వేట షురూ కానుంది. జపాన్ వేదికగా 20వ ఆసియా క్రీడలు మొదలయ్యాయి. ఆసియాలోని పలు దేశాల అథ్లెట్లు పతక వేటకు సిద్ధమవ్వగా శనివారం సంబురంగా ఆరంభ వేడుక నిర్వహించారు. మిజుహో పార్క్ అథ్లెటిక్స్ స్టేడియంలో.. ఒలింపిక్ విజేత మనూ భాకర్, కబడ్డీ ఆటగాడు పవన్ షెహ్రావత్‌లు ఈ సెరెమొనీలో భారత బృందానికి పతాకధారులుగా వ్యవహరించారు. షూటర్ మనూతో షాట్‌పుటర్ తజిందర్‌పాల్ తూర్ మువ్వన్నెల జెండా



చేబూని ముందు నడవాల్సింది. కానీ, అతడికి అధికారికంగా జెర్సీ అందడం ఆలస్యం కావడంతో ఆమెతో కలిసి పవన్ భారత దళానికి నేతృత్వం వహించాడు.

ఆసియా క్రీడల ఆరంభం సందర్భంగా.. నగోయలో వసతుల కొరత, అసౌకర్యాలను పక్కనపెట్టేసి పతకంపై దృష్టి సారించాలని మనూ భాకర్ భారత బృందానికి సూచించింది. గత సీజన్‌లో మాదిరిగానే ఈసారి కూడా వందకుపైగా పతకాలు లక్ష్యంగా మన అథ్లెట్లు పోటీ పడనున్నారు. 20వ ఆసియా క్రీడల్లో ఇండియా నుంచి 36 క్రీడా విభాగాల్లో.. 499 మంది పోటీ పడుతున్నారు. అక్టోబర్ 4వ తేదీ వరకూ ఈ మెగా టోర్నీ జరుగనుంది.

## డిసెంబర్‌లో ఐపీఎల్ 2027 వేలం.. ఈసారి టాప్‌లో ఎవరుంటారో?

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో కీలక పదవులకు ఎన్నికలు ముగియడంతో 20వ సీజన్ వేలం పై స్పష్టత వచ్చింది. ఈ డిసెంబర్‌లోనే మినీ వేలం జరుగనుంది. డిసెంబర్ రెండో వారంలో ఆక్షన్ నిర్వహించేందుకు బీసీసీఐ , ఐపీఎల్ పాలకమండలి సన్నాహకాలు చేస్తున్నాయి. గత మూడు సీజన్లుగా విదేశాల్లోనే వేలం పాట జరుపుతున్నారు. దాంతో, ఈసారి కూడా అదే ఒరవడిని కొనసాగిస్తారా? అనేది తెలియాల్సి ఉంది. త్వరలోనే వేలం షెడ్యూల్ విడుదలయ్యే అవకాశముంది. ఐపీఎల్ సీజన్‌కు ముందు ఆనవాయితీ అయిన వేలానికి వేళవుతోంది. ఇరవ-య్యో సీజన్ కోసం డిసెంబర్ రెండో వారంలో వేలం నిర్వహించేందుకు బీసీసీఐ, ఐపీఎల్ కార్యవర్గం సిద్ధమవుతున్నాయి. శుక్రవారం జరిగిన బోర్డు 95వ వార్షిక సమావేశంలో ఐపీఎల్ మినీ వేలం అంశంపై సభ్యులు చర్చించారు. అందరి సూచన మేరకు త్వరలోనే పది ఫ్రాంచైజీల యజమానులతో మాట్లాడి వేలం తేదీలను ఖరారు చేయనుంది బీసీసీఐ. అయితే.. గత మూడు సీజన్ల మాదిరిగా దుబాయ్, అబూదాభీలోనే వేలం నిర్వహిస్తారా? అనేది తెలియాల్సి ఉంది. 2023-27 సైకిల్‌లో ఇదే ఆఖరి మినీ వేలం. ఐపీఎల్ మొదలై 20 ఏళ్లు కాబోతున్నందున ఈ సీజన్‌ను ఘనంగా జరపాలని బీసీసీఐ భావిస్తోంది. ఇప్పటికే ఐపీఎల్ కార్యవర్గానికి ఎన్నికలు ముగియడంతో వేలంపై కసరత్తు చేస్తోంది బీసీసీఐ. 19వ సీజన్ వేలం డిసెంబర్ 16శ్రీ జరిగినా.. నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కారణంగా టోర్నీ ఆలస్యంగా మొదలైంది. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ కారణంగా కొన్ని మ్యాచ్‌లు రద్దయ్యాయి. ఇటీవలే అరుణ్ ధుమాల్ ఐపీఎల్ చైర్మన్‌గా, ఖైరుల్ మజుందార్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన విషయం తెలిసిందే. నిరుడు మినీ వేలంలో అత్యధిక ధర పలికిన ఆటగాడిగా కామెరూన్ గ్రీన్ రికార్డు నెలకొల్పాడు. ఈ ఆస్ట్రేలియన్ ఆల్‌రౌండర్‌ను ఏకంగా రూ.25.20 కోట్లకు కొన్నది కోల్‌కతా నైట్ రైడర్స్. రెండో అత్యధిక ధర రూ.18 కోట్లను మథీశ పథిరన కోసం ఆ ఫ్రాంచైజీయే చెల్లించింది.



## గేమ్ షో హోస్ట్‌గా హిట్‌మ్యాన్..

**భారత క్రికెటర్లతో నవ్వుల సందడి షురూ..!**

భారత వన్డే ఓపెనర్ రోహిత్ శర్మ కొత్త ఇన్నింగ్స్ మొదలెట్టాడు. మైదానంలో దిగాడంటే కళ్లుచెదిరే పుల్‌షాట్లు, ఖతర్నాక్ సిక్సర్లతో అలరించే హిట్‌మ్యాన్ తాజాగా ఓ గేమ్ షో కోసం హోస్ట్ అవతారమెత్తాడు. వచ్చే వన్డే ప్రపంచకప్ ఆడడంపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ.. సోనీ టీవీలో 'ఖీఎఅశ్రీఎ ఖీబశ్రీశ్రీ ఎశీబంవ ఒఱ్ష =శీష్ట్రఱ్ రాష్ట్రుతీఝ' అనే షోలో భారత క్రికెటర్లతో కలిసి రోహిత్ అందర్నీ కడుపుబ్బా నవ్వించనున్నాడు. ఈ గేమ్ షో శనివారం టెలీకాస్ట్ అవుతున్నందున నెట్టింట టీమిండియా మాజీ కెప్టెన్ ట్రెండింగ్‌లో ఉన్నాడు. విధ్వంసక ఓపెనర్‌గానే మనందరికీ తెలిసిన రోహిత్ శర్మ తనలోని మరో కోణాన్ని చూపిస్తున్నాడు. మైదానంలో సరదాగా, అప్పుడప్పుడు చిరాకుగా కనిపించే రోహిత్.. ఓ టీవీ షో కోసం హోస్ట్‌గా మారాడు. క్రీజులో నిల్చొని అలవోకగా సిక్సర్లు బాదే హిట్‌మ్యాన్ ఇప్పుడు.. కౌంటర్లు, సెటైర్లతో ప్రేక్షకులను నవ్వించనున్నాడు. సోనీ ఎంటర్‌టైన్‌మెంట్ టెలివిజన్‌లో »Family Full House with Rohit Sharma షోలో రోహిత్ హోస్ట్. భారత క్రికెటర్లు శ్రేయాస్ అయ్యర్, శార్దూల్ ఠాకూర్, మాజీ ఆటగాళ్లు శిఖర్ ధావన్, భారత జట్టు మాజీ కోచ్ అభిషేక్ నాయర్లను సరదాగాఈ ఓపెనర్ ఆటపట్టించాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి కావడంతో శనివారం రాత్రి 9:30 గంటలకు ఈ కార్యక్రమం ప్రసారం అవనుంది. ఇదే కంపెనీకి చెందిన డిజిటల్ ప్లాట్‌ఫామ్ సోనీలివ్ (SonyLiv) లోనూ ఈ షో స్ట్రీమింగ్ అవుతోంది. ఆట విషయానికొస్తే.. వన్డే ప్రపంచకప్ 2027 లక్ష్యంగా పెట్టుకున్న రోహిత్‌కు వెస్టిండీస్‌తో వన్డే సిరీస్ కీలకం. విండీస్‌తో మూడు మ్యాచుల్లో చెలరేగితే.. వరల్డ్‌కప్ స్క్వాడ్‌లో చోటు దక్కే అవకాశముంది.

## కోహ్లి, రోహిత్ కాదు.. భారత జట్టులో 'టఫ్ బ్యాటర్' అతడే..!



భారత క్రికెటర్లలో ఎవరికి బౌలింగ్ చేయడం కష్టం? అని అడగ్గానే.. విరాట్ కోహ్లీ , రోహిత్ శర్మ అని టక్కున చెప్పేస్తారు ఎవరైనా. కానీ, ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ మాత్రం వీరిద్దరు కాదంటున్నాడు. ఇటీవల కమిన్స్ మాట్లాడుతూ తనకు సవాల్ విసిరిన భారత క్రికెటర్ పేరును ఇటీవల వెల్లడించాడు. తన సుదీర్ఘ కెరీర్‌లో పలుదేశాల నుంచి సవాల్ విసిరిన ఆటగాళ్ల గురించి చెప్పిన ఆసీస్ సారథి.. టీమిండియాతో మ్యాచుల్లో విరాట్, హిట్‌మ్యాన్ కాకుండా తనను ఛతేశ్వర్ పుజారా ఎక్కువగా ఇబ్బంది పెట్టాడని తెలిపాడు.

భారత క్రికెట్‌లో దిగ్గజ ఆటగాళ్లు చాలామందే ఉన్నారు. వరల్డ్ క్లాస్ బ్యాటింగ్ విన్యాసాలతో మేటి బౌలర్లను గడగడ వణికించిన వారికి కొదవలేదు. అయితే.. వీరిలో టన్నుల కొద్ది పరుగులు సాధించిన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ అందరికంటే కాస్త ముందు వరసలో ఉంటారనుకుంటాం. ఎందరో బౌలర్లపై పైచేయి సాధించిన ఈ ఇద్దరు తనను అంతగా ఇబ్బంది పెట్టలేదని ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అంటున్నాడు. భారత్ విషయానికొస్తే.. తనను అత్యంత కష్టపెట్టింది మాత్రం ఛతేశ్వర్ పుజారా అని కమిన్స్ అన్నాడు. తాజాగా ప్రైమ్ వీడియో స్పోర్ట్స్ అంజ్‌లో మాట్లాడిన ప్యాటీ .. పుజారా పట్టుదల, అంకితభావం అమోఘమని, అందుకే అతడిని ఔట్ చేయడం కష్టంగా తోచేదని పేర్కొన్నాడు. టీమిండియాలో పుజారాను ఔట్ చేయడం చాలా కష్టం. అతడు నా వ్యూహాలను చిత్తు చేసేవాడు. అతడు అనుకుంటే సంతోషంగా 100 డాట్ బాల్స్ ఆడేవాడు. అంతేతప్ప ప్రత్యర్థి బౌలర్లకు ఒక్క అవకాశం కూడా ఇచ్చేవాడు కాదు అని కమిన్స్ వెల్లడించాడు.

**కుక్, డివిలియర్స్..**

అలానే వివిధ దేశాల జట్లలో తనకు సవాల్ విసిరిన, తాను ఫిదా అయిన క్రికెటర్ల పేర్లను ఆసీస్ కెప్టెన్ ఈ వీడియోలో చెప్పాడు. మూడు ఫార్మాట్ల కెరీర్లో బ్రెండన్ మెక్‌కల్లమ్(న్యూజిలాండ్), తిలకరత్నే దిల్షాన్ (శ్రీలంక), అలెస్టర్ కుక్(ఇంగ్లండ్), ఏబీ డివిలియర్స్(దక్షిణాఫ్రికా), క్రిస్ గేల్ (వెస్టిండీస్)లు తనను ఇబ్బంది పెట్టారని కమిన్స్ వివరించాడు. ఇక పాకిస్థాన్ మాజీ స్పిన్నర్ సయీద్ అజ్మల్ ఓవర్లో ఆఖరి బంతికి తాను క్లీన్‌బౌల్డ్ అవ్వడం తనకింకా గుర్తుందని కమిన్స్ అన్నాడు. అక్టోబర్ 9న దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌కు సిద్ధమవుతున్నాడీ వెటరన్ పేసర్.

## నాని 'ది ప్యారడైజ్' సినిమాలో 'పొడుస్తున్న పొద్దుమీద'?

నేచురల్ స్టార్ నాని హీరోగా, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ మాస్ యాక్షన్ మూవీ 'ది ప్యారడైజ్'. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన అప్‌డేట్స్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను క్రియేట్ చేయగా, తాజాగా మ్యూజికల్ ఫీస్ట్‌కు సంబంధించిన ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతంలో రాబోతున్న పాటల జాబితా నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. తెలంగాణ ఉద్యమ గీతంగా కోట్లాది మంది ప్రజల హృదయాలను హత్తుకున్న ప్రసిద్ధ ప్రజా యుద్ధ నౌక గద్దర్ అమూల్యమైన గీతం 'పొడుస్తున్న పొద్దుమీద నడుస్తున్న కాలమా...' పాటను ఈ సినిమాలో ఉపయోగిస్తున్నట్లు ఇన్‌సైడ్ టాక్ గట్టిగా వినిపిస్తోంది. ఇప్పటికే 'ఆయా షేర్', 'ఏష నాగుల' పాటలతో పాటు ఈ ఐకానిక్ ఫోక్ సాంగ్ కూడా సినిమాలో చోటు చేసుకుంటే, థియేటర్లలో ప్రేక్షకుల ఊపు చూసి థియేటర్లు ఊగిపోవడం ఖాయమని సినీ వర్గాలు అంటున్నాయి. అనిరుధ్ మ్యూజిక్, శ్రీకాంత్ ఓదెల టేకింగ్, నాని మాస్ పెర్ఫార్మెన్స్‌కు తోడు ఈ ఫోక్ సాంగ్ తాలుక వైబ్స్ తోడైతే సిల్వర్ స్క్రీన్ మీద రికార్డులు తిరగరాయడం పక్కా అని అభిమానులు అంచనా వేస్తున్నారు. అయితే దీనిపై చిత్రయూనిట్ ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఇవి కేవలం రుమర్స్ అని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.



## తెలంగాణ షో జంపింగ్ విన్నర్ హాషమ్



హైదరాబాద్, తెలంగాణ షో జంపింగ్ చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్ యువ రైడర్ మహమ్మద్ హాషమ్ సత్తా చాటాడు. నాసర్ పోలో -- ఈక్వెస్ట్రియన్ అకాడమీ వేదికగా శనివారం మొదలైన ఈ టోర్నీలో హాషమ్ 115-120 సెం.మీ షో జంపింగ్ ఓపెన్ కేటగిరీలో విజేతగా నిలిచాడు. ది అశ్వ కలెక్టివ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించి కాని కాంగ్ గుర్రంపై అద్భుత ప్రదర్శన చేసిన అతను అగ్రస్థానం అందుకున్నాడు. కోవై స్టేబుల్స్ జట్టు రైడర్ స్నేథిల్ రన్నరప్‌గా నిలిచాడు.

## జతిన్ దేవ్‌కు స్వర్ణం



హైదరాబాద్, తెలంగాణ స్టేట్ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ యువ ఆటగాడు జతిన్ దేవ్ స్వర్ణ పతకం గెలిచాడు. అండర్-19 బాలుర విభాగంలో చాంపియన్‌గా నిలిచాడు. ఎల్బీ స్టేడియంలో శనివారం జరిగిన ఫైనల్లో జతిన్ 11-8,15-13, 8-11,12-10,12-10తో ప్రియాన్‌పై విజయం సాధించాడు.

## భారత్, శ్రీలంకకు షాకిస్తూ.. టీ20ల్లో అగ్రస్థానానికి ఇంగ్లండ్..!




అంతర్జాతీయ పురుషుల టీ20ల్లో ఇంగ్లండ్ జోరు కొనసాగుతోంది. స్వదేశంలో భారత్‌ను వైట్‌వాష్ చేసిన ఇంగ్లండ్.. ఇప్పుడు శ్రీలంక(ూతీఱశ్రీఝఅఝ)ను క్లీన్‌స్వీప్ చేసి ఐసీసీ నంబర్ 1 ర్యాంక్ పట్టేసింది. రెండు రోజుల క్రితం రెండో స్థానంలో ఉన్న హ్యారీబ్రూక్ సేన మూడో టీ20లో అద్భుత విజయంతో టీమిండియాను వెనక్కి నెట్టింది. 1,1021 పాయింట్లు, 269 రేటింగ్స్‌తో అగ్రస్థానానికి ఎగబాకింది ఇంగ్లండ్.స్వదేశంలో పంజా విసురుతున్న ఇంగ్లండ్ పురుషుల టీ20 టీమ్ ర్యాంకింగ్స్‌లో దుమ్మురేపింది. ఈమధ్యే సొంతగడ్డపై ఐదు టీ20ల సిరీస్‌లో భారత జట్టును వైట్‌వాష్ చేసిన హ్యారీ బ్రూక్ సేన.. ఈసారి శ్రీలంక పని పట్టింది. మూడు టీ20ల సిరీస్‌లో లంకను చిత్తు చిత్తుగా ఓడించిన ఇంగ్లండ్ నంబర్ 1 ర్యాంకు కైవసం చేసుకుంది.శనివారం జరిగిన మూడో టీ20లో 8 వికెట్ల తేడాతో గెలుపొంది సిరీస్‌ను 3-0తో దక్కించుకున్న ఇంగ్లండ్.. భారత్‌ను రెండో స్థానానికి నెట్టేసింది. ప్రస్తుతం 269 రేటింగ్స్‌తో టీ20 ర్యాంకింగ్స్‌లో ఇంగ్లండ్ అగ్రస్థానంలో నిలవగా.. భారత్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా జట్లు వరసగా రెండు, మూడు, నాలుగు, ఐదో ర్యాంకులో కొనసాగుతున్నాయి.

## న్యూజిలాండ్‌కు ఎదురుదెబ్బ.. టీమిండియాతో సిరీస్‌కు యువ ఓపెనర్ డౌటే..!



టీమిండియాతో సిరీస్‌కు ముందే న్యూజిలాండ్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ రచిన్ రవీంద్ర (ఝఎష్ట్రఱఅ ఝజఱఅఎతీఝ) అనూహ్యంగా గాయపడ్డాడు. డైవింగ్ క్యాచ్ పట్టే క్రమంలో అతడి కుడి భుజం కాస్త పక్కకు జరిగింది. ప్రమోషనల్ షూట్ కోసం అతడు బౌండరీ లైన్ సమీపంలో క్యాచ్ అందుకునే క్రమంలో ఈ ఘటన జరిగింది. దాంతో.. భుజం స్థానభ్రంశం చెందడంతో అతడు త్వరలో టీమిండియాతో జరుగనున్న ఐదు మ్యాచ్‌ల పొట్టి సిరీస్‌లో ఆడడంపై సందేహాలు నెలకొన్నాయి. స్వదేశంలో టీ20 సిరీస్‌కు ముందే న్యూజిలాండ్‌కు ఊహించని షాక్. భారత జట్టుతో కీలకమైన ఐదు మ్యాచ్‌ల్లో యువ ఓపెనర్ రచిన్ రవీంద్ర ఆడడం అనుమానమే అనిపిస్తోంది. ఎందుకంటే.. ఈ చిచ్చరపిడుగు అనుకోకుండా మైదానంలో గాయపడ్డాడు. ఆక్లాండ్‌లో బుధవారం (సెప్టెంబర్ 16)న ఓ ప్రమోషనల్ షూట్ కోసం అతడు డైవింగ్ క్యాచ్ పట్టబోయాడు. కుడివైపు డైవ్ చేస్తూ బంతిని అందుకునే క్రమంలో అతడు సేఫ్టీ మ్యాట్‌పై పడిపోయాడు. దాంతో.. నొప్పితో విలవిలలాడిన రచిన్‌కు స్కానింగ్ పరీక్షలు నిర్వహించగా కుడి భుజం స్థానభ్రంశం చెందిందని వైద్యులు తెలిపారని కివీస్ పర్ఫార్మెన్స్ మేనేజర్ మైక్ సాండ్లే వెల్లడించాడు. 'ఓ షూట్ కోసం క్యాచ్ అందుకునే క్రమంలో దురదృష్టవశాత్తూ రచిన్ గాయపడ్డాడు. అందుకు మాకు చాలా బాధగా ఉంది. అతడు త్వరగా కోలుకుని మైదానంలో అడుగుపెట్టాలని కోరుకుంటున్నాం. ఆటగాళ్ల అంగీకారంతోనే కమర్షియల్ షూట్ నిర్వహిస్తాం.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609